PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :193 | పేజీలు : 8 | వెల రూ.5 | మంగళవారం 04.08.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh






# తెలంగాణలో.. పెట్టుబడులు పెట్టండి

## మాతృభూమికి రుణం తీర్చుకోండి

- అమెరికాలో ప్రవాస భారతీయులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి మాతృభూమికి రుణం తీర్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని బాల్టిమోర్‌లో జరిగిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) 19వ జాతీయ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, తెలంగాణను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలకు పోటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తున్నామని భట్టి తెలిపారు. పరిశ్రమల స్థాపనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాత సూర్యుడు

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా..

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవసగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్, 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని, ఈ విద్యా విప్లవంలోనూ ప్రవాసులు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ప్రవాస భారతీయులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. అలాగే, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్ఆర్ఐలకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు



# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాత సూర్యుడు నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు.



ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

**ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదర**

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జేలోనూ విజయవంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.






# లోక్‌సభలో హైడ్రామా..

## అయోధ్య విరాళల చోరీపై చర్చకు పట్టు

- సభ కార్యక్రమాలను అడ్డుకున్న విపక్షాలు
- నిరసనల మధ్యే రెండు బిల్లులు ప్రవేశపెట్టిన అధికార పక్షం
- సభ రెండు సార్లు వాయిదా

**ఢిల్లీ,** ప్రభాత సూర్యుడు

నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటనలపై విపక్షాలు సోమవారం లోక్‌సభను స్తంభింప చేశాయి. దీంతో లోక్‌సభను రెండు సార్లు వాయిదా వేశారు. సభ సజావుగా సాగనివ్వాలని స్పీకర్ విపక్ష సభ్యులను కోరారు. కానీ విపక్ష సభ్యులు ఏమాత్రం తగ్గలేదు. నినాదాలతో సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. అయితే ఆందోళనల మధ్యలోనే సభలో రెండు బిల్లులను ప్రవేశ పెట్టారు. కేంద్ర సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్.. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ బిల్లు 2026ను, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ బిల్లు 2026ను లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. విపక్ష సభ్యులు ఆ బిల్లులను వ్యతిరేకిస్తూ నోటీసులు జారీ చేశారు. కానీ మూజువాణి ఓటు ద్వారా ఆ బిల్లులను ప్రవేశ పెట్టారు. బిల్లులకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు విపక్ష సభ్యులు రిజిస్టర్ చేసుకున్నా.. ఆ సమయంలో ఎవరూ మాట్లాడలేదు.. తొలుత స్పీకర్ ఓం బిర్లా సభను 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత మళ్లీ 2 గంటలకు వాయిదా వేశారు. కానీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రశ్నోత్తరాల సమయం జరగలేదు. విద్యార్థులపై లాఠీఛార్జ్ అంశంలో అమిత్ షా ప్రకటన చేయాలనీ కోరుతూ విపక్షాలు ఆందోళన చేశాయి. ఇవాళ సభ ప్రారంభమైన తర్వాత కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు గెలిచిన అథ్లెట్లకు లోక్‌సభ స్పీకర్ కంగ్రాట్స్ తెలిపారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, అయోధ్య విరాళాల చోరీ అంశాలపై పార్లమెంట్ ఆవరణలో విపక్షాలు ప్లకార్డులతో ఆందోళన చేపట్టాయి.



## హీరో సూర్య ఊరికి వెళ్లి 'ఒణక్కం' అంటూ ఊపేసిన తెలుగు దర్శకుడు

'ఒణక్కం' అంటూ తమిళ ప్రేక్షకులను, అభిమానులను ఉర్రూతలూగిస్తూ వేదికపైకి వచ్చి తన ప్రసంగాన్ని ప్రారంభించి.. తమిళ గడ్డపై సూర్య క్రేజ్‌ను మరోసారి చాటిచెప్పారు సౌత్ ఇండియా వర్సటైల్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం విశ్వనాథ్ అండ్ సన్స్ ఆడియో విడుదల వేడుక కోయంబత్తూర్‌లో అభిమానుల సమక్షంలో కోలాహలంగా జరిగింది. ఈ వేడుకలో తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి తమిళంలో మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. 'ఒణక్కం' అంటూ తమిళ ప్రేక్షకులను, అభిమానులను ఉర్రూతలూగిస్తూ వేదికపైకి వచ్చి తన ప్రసంగాన్ని ప్రారంభించి.. తమిళ గడ్డపై సూర్య క్రేజ్‌ను మరోసారి చాటిచెప్పారు. హిట్ స్టేట్‌మెంట్‌లతో బజ్ క్రియేట్ చేస్తున్న మేకర్స్! ఈ సందర్భంగా మాట్లాడిన వెంకీ అట్లూరి, కోయంబత్తూర్‌ను ఈవెంట్ వేదికగా ఎంచుకోవడానికి గల ప్రత్యేక కారణాన్ని వెల్లడించారు. ఈ సినిమా ప్రయాణాన్ని మొదట పళని మలైలోని మురుగన్ భగవానుడి ఆశీస్సులతో ప్రారంభించామని.. అందుకే మొదటి భారీ ఆడియో వేడుకను కూడా సూర్య సొంత ఊరైన కోయంబత్తూర్‌లో.. ఆయన అభిమానుల మధ్య నిర్వహించాలనుకున్నామని తెలిపారు.



2023లోనే సూర్య గారితో సినిమా చేయాలని తాను మనస్ఫూర్తిగా కోరుకున్నానని.. ఈ రోజు ఆ కోరిక నెరవేరడంపై ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. సినిమా విశేషాలు షేర్ చేస్తూ... మునుపెన్నడూ చూడని రీతిలో సూర్య క్యారెక్టరైజేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా యవ్వనంలో ఉండే అబ్బాయిలు తమ తల్లిదండ్రుల వద్ద కొన్ని నిజాలు దాచే క్రమంలో జరిగే సన్నివేశాలను ఎంతో వినోదాత్మకంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఇందులో సూర్య .. నటి రాధిక శరత్‌కుమార్‌ల మధ్య వచ్చే దాదాపు 10 నిమిషాల కామెడీ సన్నివేశం ప్రేక్షకులను థియేటర్లలో కడుపుబ్బ నవ్విస్తుందని.. సూర్య కెరీర్‌లోనే ఇదొక కొత్త తరహా హ్యూమన్ లవ్ స్టోరీగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే చిత్రబృందాన్ని, నటీనటులను వెంకీ అట్లూరి కొనియాడారు. హీరోయిన్ మమితా బైజు సెట్‌లో ఒక కుటుంబ సభ్యురాలిలా కలిసిపోయిందని ప్రశంసించారు. ఇక సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌తో తనకు ఇది మూడో సినిమా అని.. ప్రతిసారీ తన అంచనాలకు మించి అద్భుతమైన మ్యూజిక్ అందిస్తారని అన్నారు. కెమెరామెన్ నిమిష్, ఎడిటర్ నవీన్ నూలిలతో పాటు ఇతర సాంకేతిక నిపుణులందరూ సినిమా అద్భుతంగా రావడం కోసం పడిన కష్టాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకుని ధన్యవాదాలు తెలియజేశారు. ొాశ్రీంశీ =ఝుఃఅ – 'క్రిష్ 4' డైలమా: నక్కను చూసి వాత పెట్టుకోవడం కుదరదు చివరగా విశ్వనాథ్ అండ్ సన్స్ చిత్రం కేవలం అభిమానులకే కాకుండా కుటుంబ సమేతంగా చూడదగ్గ అద్భుతమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని హామీ ఇచ్చారు.

## ప్రేమ పెళ్లితో ముగిసిపోయేది కాదు.. స్త్రీల గౌరవం, ప్రేమపై స్టార్ హీరో సంచలన వ్యాఖ్యలు!

సౌత్ ఇండియా వర్సటైల్ స్టార్ హీరో సూర్యకు తెలుగు ఆడియెన్ లో ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. అతడు ఇప్పుడు ఒక తెలుగు దర్శకుడు తెరకెక్కించిన ద్విభాషా చిత్రంలో నటించాడు. సౌత్ ఇండియా వర్సటైల్ స్టార్ హీరో సూర్యకు తెలుగు ఆడియెన్ లో ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. అతడు ఇప్పుడు ఒక తెలుగు దర్శకుడు తెరకెక్కించిన ద్విభాషా చిత్రంలో నటించాడు. తన దర్శకుడిని ఆకాశానికెత్తేస్తున్నాడు. దానికి కారణం స్త్రీలను గౌరవిస్తూ అతడు తీసిన సినిమా. సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన –విశ్వనాథ్ అండ్ సన్స్– ఆడియో విడుదల వేడుక ఇటీవల ఎంతో కోలాహలంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో సూర్య మాట్లాడిన మాటలు, ముఖ్యంగా ప్రేమ, వివాహ బంధం.. సమాజంలో మహిళలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై అతడు వెల్లడించిన అభిప్రాయాలు నెటిజన్లను, అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. హిట్ స్టేట్‌మెంట్‌లతో బజ్ క్రియేట్ చేస్తున్న మేకర్స్! సూర్య మాట్లాడుతూ ప్రేమ అనేది కేవలం వివాహానికి ముందు మాత్రమే ఉ ండేది కాదని.. పెళ్లితో ముగిసిపోయేది కాదని స్పష్టం చేశారు. వివాహమై 20 సంవత్సరాలు గడిచినా ఒకరిపై ఒకరు అదే ప్రేమాభిమానాలను, పరస్పర గౌరవాన్ని నిరంతరం చూపిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. మనుషులు వారి ఆలోచనలు కాలంతో పాటు మారినా.. దంపతుల మధ్య ఉండే ఆప్యాయత, అనురాగాలు శాశ్వతంగా నిలిచిపోవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా సమాజంలో కుటుంబంలో మహిళలు చేసే త్యాగాలను సూర్య ప్రత్యేకంగా కొనియాడారు. ఒక పురుషుడు తన లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టే సమయం కంటే ఒక మహిళ తన గమ్యాన్ని చేరుకోవడానికి పదింతలు కష్టపడాల్సి వస్తుందని అన్నారు. ఇల్లు, పిల్లలు, కుటుంబ బాధ్యతల కోసం మహిళలు ఎంతో కాంప్రమైజ్ అవుతారని.. అందుకే కేవలం ప్రేమించడమే కాకుండా వారి విజయాలకు వంద రెట్లు ఎక్కువ గౌరవం ఇవ్వాలని వేదికపై నుండి పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈవెంట్ ముగిసిన తర్వాత అక్కడకు వచ్చిన మహిళలందరూ సురక్షితంగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని అభిమానులకు సూచించి తన బాధ్యతాయుత ప్రవర్తనను చాటుకున్నారు. ఈ వేడుకలో తన వ్యక్తిగత, వృత్తిగత ప్రయాణంలో భాగమైన పలువురిని సూర్య గుర్తుచేసుకున్నారు. సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ.. తన తమ్ముడు కార్తి విదేశీ విద్య కోసం గతంలో ఆమె చేసిన ఆర్థిక సహాయాన్ని ఎప్పటికీ మరచిపోలేనని భావోద్వేగానికి గురయ్యారు. అలాగే సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌తో తనకున్న సుదీర్ఘ ప్రయాణాన్ని –సూరరై పోట్రు– (ఆకాశం నీ హద్దురా) చిత్రానికి వచ్చిన జాతీయ అవార్డు సాధించిన క్షణాలను గుర్తుచేసుకొని.. ఆయనను ఒక తమ్ముడిలా కొనియాడారు. నటి మమితా బైజు నటనను, దర్శకుడు వెంకీ కథా కథనాలను.. చిత్ర సాంకేతిక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. చివరగా గత 28 సంవత్సరాలుగా తనను నిరంతరం ఆదరిస్తున్న అభిమానులే తన నిజమైన స్నేహితులని సూర్య ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు తన పుట్టినరోజు సందర్భంగా తమిళనాడు వ్యాప్తంగా 5000 మందికి పైగా రక్తదానం చేయడం.. వేలాది మందికి లబ్ధి చేకూర్చడంపై కృతజ్ఞతలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ స్క్రీన్ టైమ్ తగ్గించి.. కుటుంబ సభ్యులు, బంధువులతో ఎక్కువ సమయం గడుపుతూ నిజమైన జీవిత జ్ఞాపకాలను ఏర్పరచుకోవాలని ఆయన హితవు పలికారు.



## 'క్రిష్ 4' డైలమా: నక్కను చూసి వాత పెట్టుకోవడం కుదరదు

అనారోగ్యం కారణంగా రాకేష్ రోషన్ ఈ ప్రాజెక్టుకు బాధ్యతలు చేపట్టకపోయినా.. హృతిక్ బాధ్యతలు తీసుకున్నా ప్రయోజనం ఏదీ లేదు. హృతిక్ రోషన్ లాంటి ఒక డెబ్యూ డైరెక్టర్ క్రిష్ ఫ్రాంచైజీలో 4వ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారని, స్వయంగా నటిస్తూ, సినిమాకి దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్నారని రాకేష్ రోషన్ బృందం అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే హృతిక్ బాధ్యతలు చేపట్టినా కానీ, ఈ ప్రాజెక్టులో ఎలాంటి కదలికలు రాలేదు. అనారోగ్యం కారణంగా రాకేష్ రోషన్ ఈ ప్రాజెక్టుకు బాధ్యతలు చేపట్టకపోయినా.. హృతిక్ బాధ్యతలు తీసుకున్నా ప్రయోజనం ఏదీ లేదు. యష్ రాజ ఫిలింస్ అధినేత బడ్జెట్ విషయంలో రోషన్ ద్వయంతో విభేధించారని కూడా కథనాలొచ్చాయి. క్రిష్ 4 కోసం వేల కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందని రాకేష్ రోషన్ తొలి నుంచి చెబుతూనే ఉన్నారు. బడ్జెట్లు సర్దుబాటు కాకపోవడం వల్లనే తాము ఈ ప్రాజెక్టును డిలే చేస్తున్నామని స్పష్టంగా చెప్పారు. ఈరోజుల్లో అవెంజర్స్, అవతార్ లాంటి భారీ చిత్రాలను చూడటానికి అలవాటు పడిన భారతీయుల కళ్లకు సాధాసీదా బడ్జెట్లతో సినిమాలు తీసి చూపిస్తామంటే నచ్చవని చాలా ప్రాక్టికల్ గా ఆలోచించారు రాకేష్ రోషన్. కారణం ఏదైనా ఇప్పుడు స్పైడర్ మేన్ – బ్రాండ్ న్యూ డే గ్రాండ్ సక్సెస్ – భారీ ఓపెనింగులు చూసాక.. అసలు భారతీయ సూపర్ హీరో క్రిష్ కథతో నాలుగో భాగం ఎప్పుడు తెరకెక్కుతుంది? అంటూ నిలదీసేవాళ్లు పెరిగారు. సోషల్ మీడియాల్లో దీనిపై ఇప్పుడు విస్తృతంగా చర్చ సాగుతోంది. అయితే ప్రాక్టికాలిటీ అనేది వేరుగా ఉంటుంది. బడ్జెట్లు పెట్టేవాళ్ల చుట్టూనే సినిమా ఇండస్ట్రీ తిరుగుతుందనేది ఒక నిత్య సత్యం.



యష్ రాజ్ ఫిలింస్ ఈ సినిమా కోసం ఆశించిన బడ్జెట్ సమకూర్చినప్పుడు ఎందుకు చిత్రీకరణకు వెళ్లరు? అనేది పెద్ద ప్రశ్న. ప్రస్తుతం ఇంకా డైలమా కొనసాగడానికి బడ్జెట్ పరమైన సమస్యలే కారణమని ఊహిస్తున్నారు. మొదటి రోజే 100 కోట్లు కొల్లగొట్టి మొదటి వీకెండ్ లో 300 కోట్లు పైగా వసూలు చేసే రేంజులో క్రిష్ 4 కూడా తెరకెక్కితేనే స్పైడర్ మేన్ – బ్రాండ్ న్యూ డే రేంజు రిజల్ట్ ను అందుకోగలదు. భారీ విజువల్స్– అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ సామర్థ్యం చాలా అవసరం. వీటన్నిటినీ మించి ఎమోషన్ ని రగిలించే కంటెంట్ కోసం స్క్రిప్టును తీర్చిదిద్దే సమర్థత కూడా ఇంకా ముఖ్యమైనది. మొత్తానికి ఏం లోపం ఉందో తెలీదు కానీ క్రిష్ ఫ్రాంఛైజీ నుంచి నాలుగో సినిమా బయటకు రావాలంటే ఇంకా చాలా సమయం పట్టేట్టు కనిపిస్తోంది. ఈలోగానే రామాయణం, వారణాసి, కల్కి 2898 ఏడి, డ్రాగన్ వంటి చిత్రాలు భారతదేశంలో స్పైడర్ మేన్– బ్రాండ్ న్యూ డే తరహా ఓపెనింగులతో సంచలనాలు సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. బహుశా ఈ సినిమాలన్నీ –క్రిష్ 4–కి ఒక దారి చూపిస్తాయని కూడా అభిమానులు భావిస్తున్నారు. ఎంసియు, డిసియు రేంజు సినిమాగా క్రిష్ 4 ని మలచాలంటే కచ్చితంగా రామాయణం కోసం నమిత్ మల్హోత్రా పెడుతున్నంత పెద్ద బడ్జెట్ ని యష్ రాజ్ ఫిలింస్ ఆదిత్యా చోప్రా సమకూర్చాల్సి ఉంటుంది. కానీ అది జరుగుతుందా? అన్నదే ఇప్పుడు సస్పెన్స్ గా మారిందని హిందీ మీడియాల్లో కథనాలొస్తున్నాయి. ప్రస్తుతానికి నక్కను చూసి వాత పెట్టుకోవడం కుదరదు!

## ఫ్లాప్ సినిమాల పై వర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ అంటేనే.. వివాదానికి కేంద్ర బిందువు. తన గురించి ఎవరు ఏమనుకుంటారో ? తన పోస్ట్ ల పై ఎదుటి వ్యక్తులు ఎలా ఫీల్ అవుతారో ? లాంటి వాటి గురించి వర్మ అస్సలు ఆలోచించడు. రామ్ గోపాల్ వర్మ అంటేనే కాంట్రవర్సీ. తాజాగా ఈ వివాదాస్పద డైరెక్టర్ ఓ ఇంటర్వ్యూలో సినిమా ఇండస్ట్రీ పై, ఫ్లాప్ సినిమాల పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ.. 'సినిమా ఇండస్ట్రీ అనేది కేవలం ఫ్లాప్ సినిమాల మీదే ఎక్కువగా నడుస్తుంది. అంతేగాని సినిమా ఇండస్ట్రీ హిట్ సినిమాల వల్ల నడవదు. ఇది చాలా మందికి తెలియదు' అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి. మొత్తానికి సినిమాలకు గ్యాప్ ఇచ్చినా.. తన శైలి కామెంట్స్ కు మాత్రం వర్మ గ్యాప్ ఇవ్వడం లేదు.

## అందుకే 'వారణాసి' ఐమాక్స్‌లో తీస్తున్నాం -- రాజమౌళి




రాజమౌళి -- మహేష్ బాబు కలయికలో రాబోతున్న సినిమా 'వారణాసి'. ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్ళినప్పటి నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా సాగే ఈ సాహస గాథను ఐమాక్స్ కోసం చిత్రీకరిస్తున్నారని అభిమానులకు ఇప్పటికే తెలుసు. అయితే, అసలు ఈ ప్రీమియం లార్జ్–ఫార్మాట్‌ను ఎందుకు ఎంచుకున్నారో ఇప్పటివరకు రాజమౌళి ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. రీసెంట్ గా ఫ్రెంచ్ పత్రిక 'త్సొనామి'కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో, దీని గురించి రాజమౌళి మాట్లాడుతూ.. ఈ సినిమాలోని అద్భుతమైన భారీతనమే అందుకు కారణం. ప్రేక్షకులను పూర్తిగా లీనమయ్యేలా చేసే సినిమాటిక్ అనుభూతిని అందించగల ఫార్మాట్ ఐమాక్స్. పైగా రామాయణంలోని భారీ వానర సేనలతో పాటు, దాదాపు 300 అడుగుల (సుమారు 91 మీటర్లు) ఎత్తులో నిటారుగా ఉండే భారీ అంటార్కిటిక్ మంచు నిర్మాణాలు కూడా ఈ సినిమాలో ఉన్నాయి. ఐమాక్స్ యాస్పెక్ట్ రేషియో మాత్రమే, ఆ సన్నివేశాల భారీతనానికి న్యాయం చేయగలదు. అందుకే ఆ ఫార్మాట్ ఎంచుకున్నాం' అని రాజమౌళి తెలిపారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను కెఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, కథా కథనాన్ని విజయేంద్ర ప్రసాద్ రూపొందించారు. ఇక ఈ సినిమాకి దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు.

## రష్మిక, మృణాల్ , నభా నటేష్ లకు కలిసి రాని ప్రయత్నాలు!

పరిశ్రమలో హీరోయిన్లు గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా విభిన్నమైన కథలను, వైవిధ్యభరిత పాత్రలను ఎంచుకుంటూ తమ పరిధులను విస్తరించుకునే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలో హీరోయిన్లు గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా విభిన్నమైన కథలను, వైవిధ్యభరిత పాత్రలను ఎంచుకుంటూ తమ పరిధులను విస్తరించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇలాంటి ప్రయోగాలు ప్రతిసారీ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. తాజాగా టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీలలోనూ కొందరు అగ్ర నాయికలు చేసిన విభిన్న ప్రయత్నాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా ప్రభావాన్ని చూపలేకపోయాయి. ఈ కోవలోనే రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, నభా నటేష్ వంటి క్రేజీ భామలు సరికొత్త జోనర్లు .. భిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి ప్రయత్నించారు. 'కాక్‌టెయిల్ 2', 'డెకాయిట్', 'నాగబంధం' వంటి చిత్రాలలో వీరు చేసిన ప్రయోగాలు సోషల్ మీడియాలో విపరీతమైన చర్చకు దారితీశాయి. కానీ ఆయా చిత్రాల కథాకథనాలు, వీరు పోషించిన పాత్రలు ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యాయి. నేషనల్ క్రష్ రష్మిక మందన్న గ్లామర్ ఇమేజ్‌ను పక్కన పెట్టి ఇంటెన్స్ డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలను ఎంచుకునే క్రమంలో కొన్ని ప్రయోగాత్మక చిత్రాలపై దృష్టి పెట్టారు. అయితే ఆమె చేసిన ఆ ప్రత్యేక ప్రయత్నాలు ప్రేక్షకులకు కనెక్ట్ కాలేకపోయాయి. పాత్రల ఎంపికలో కొత్తదనం ఉ న్నా? కథనంలో లోపాలు రష్మిక కష్టాన్ని వెనక్కి నెట్టేలా చేశాయి. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలతో వరుస విజయాలు అందుకున్న మృణాల్ ఠాకూర్ కూడా సరికొత్త జోనర్లలోకి అడుగుపెట్టే ప్రయత్నం చేశారు. 'డెకాయిట్' లాంటి రా అండ్ రస్టిక్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్ సినిమాలలో ఆమె చేసిన సాహసం అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ వెండితెరపై ఆ పాత్ర తాలూకు లోతు, ఎమోషన్ ప్రేక్షకులను తాకడంలో విఫలమవడంతో ఆ ప్రయత్నం కూడా అనుకున్నంతగా రీచ్ కాలేకపోయింది. గ్లామర్ బ్యూటీగా గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ కూడా 'నాగబంధం' లాంటి మిథలాజికల్ అడ్వెంచర్ జోనర్ సినిమాలతో సరికొత్తగా ప్రయత్నించారు. కానీ ఈ సినిమాల నిర్మాణ శైలి, అనుకున్న విధంగా ఎన్విరాన్‌మెంట్‌ను తెరపై ఆవిష్కరించడంలో జరిగిన పొరపాట్లు ఆమె పాత్రకు పెద్దగా ప్లస్ కాలేదు. దీంతో ఈ భామలందరి కష్టానికి సరైన ఫలితం దక్కలేదనే చెప్పాలి. ఈ అనుభవాలన్నీ గమనిస్తే స్టార్ హీరోయిన్లు సాధారణ ఇమేజ్ నుండి బయటపడి సరికొత్తగా ప్రయత్నించడం అభినందనీయమే అయినా? కేవలం ప్రయోగాలు చేయడం మాత్రమే సరిపోదు. కథాబలం, బలమైన పాత్ర చిత్రణ ఉంటేనే ఏ నాయికనైనా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఇకపై ఈ భామలు ఆచితూచి అడుగులు వేస్తూ తమలోని నటిని బయటపెట్టే కంటెంట్ ఉన్న బలమైన పాత్రలను ఎంచుకుంటేనే అనుకున్న ఫలితాలకు అవకాశం ఉంటుంది.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555